

తెలుగు దిన పత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

## నిజామాబాద్

శుక్రవారం 08 మార్చి 2024 పేజీలు 8


ప్రతి అక్షరం - ప్రజల కోసం
ప్రజాజ్యోతి
తెలుగు దినపత్రిక

జర్నలిస్టులు కావలెను

మీకు “రాసే దమ్ముందా...? అయితే రండి...

ఎవరికి కోమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.

- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పుడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.

నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను. నిజామాబాద్ సిటి, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.

www.prajajyothinews.com www.epaperprajajyothinews.com

సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్
నిజామాబాద్ ఉమ్మడి జిల్లా, సెల్: 9059330305


# వాళ్ళిద్దరిది “భూం” మాయ..




## ఇచ్చినంత ఇద్దాం... లేదంటే ఐ.పి. పెడదాం...

**నిజామాబాద్ నగర శివారులోని మాధవ నగర్ బైపాస్ రోడ్డులో వెలసిన ఓ వెంచర్ లో జరిగిన అక్రమాలు తవ్విన కొద్ది బయట పడుతున్నాయి. పట్టేదారుల నుంచి 16 ఎకరాల 20 గుంటల భూమిని కొనుగోలు చేసిన జే జే డెవలపర్స్ ప్లాట్లుగా మార్చి అమాయకులైన 68 మంది నుంచి సుమారు రూ.10.50 కోట్లకు పైగా నిధులు సేకరించారు.ఈ మేరకు వారికి అగ్రిమెంట్లు చేసి ఇచ్చారు. కానీ రిజిస్ట్రేషన్ చేయలేదు. ఇక్కడే అసలు తిరకాసు పెట్టీ, కొందరు ఫైనాన్షియర్స్ నుంచి సుమారు 14 కోట్లు ఫైనాన్స్ తీసుకొని ఆ భూమిని నేరుగా పట్టేదారుల నుంచి వారి పేరిట రిజిస్ట్రేషన్ చేయడం గమనార్హం. పట్టేదారులకు చెల్లించాల్సిన నిధులు సమకూరకపోవడంతో డెవలపర్స్, ఫైనాన్సియర్స్ ను ఆశ్రయించక తప్ప లేదు.ఈ భూమిని తాము ప్లాట్లుగా మార్చి కొనుగోలుదారుల నుంచి 10.50 కోట్ల రూ.లు తీసుకొని అగ్రిమెంట్లు చేసి ఇచ్చామని ముందుగానే జే జే డెవలపర్స్, ఫైనాన్షియర్లకు తెలియజేశారు. రూ.14 కోట్లు తిరిగి చెల్లించాక తమ భూమిని తమ పేరిట రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని ఒప్పందం చేసుకున్నారు. అయితే ప్రస్తుతం ఆ భూమి విలువ భారీగా పెరిగి రూ .60 కోట్లకు చేరడంతో ఫైనాన్షియర్లు మాట మార్చారు. ఆ భూమిని ఎలాగైనా దక్కించుకోవాలనే ఉద్దేశంతో జే జే డెవలపర్స్ పై ఒత్తిడి పెంచి ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి ఎగనామం పెట్టేందుకు పన్నాగం పన్నారు.**

**ఆ వెంచరులో అంతా మాయాజాలం**

**బాధితుల సొమ్ము ఎగవేసెందుకు సిద్ధం**

**చక్రం తిప్పుతున్న ఫైనాన్షియర్స్**

**చేతులు ఎత్తివేసే ప్రయత్నంలో డెవలపర్స్**

నిజామాబాద్ (ప్రజా జ్యోతి ప్రతినిధి):

### ఐ.పి. పెట్టేసి చేతులెత్తేస్తే పోలా...

ఈ తతంగానికి సూత్రధారులుగా వ్యవహరిస్తున్న ఫైనాన్షియర్లు కొత్త నాటకానికి తెర లేపారు. సందట్లో సడే మియాగా ఈ భూ వివాదంలోకి చొరబడిన మరో కేబుల్, రియల్ వ్యాపారి సరికొత్త నాటకాన్ని రచించారు. ఆయన డైరెక్షన్లో, ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి కుచ్చు టోపీ పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు.జే జే డెవలపర్స్ కు ఐ.పి. కోసం కోర్టును ఆశ్రయించాలని ఉచిత సలహా ఇచ్చినట్లు తెలిసింది. పోలీసు కేసుతో పాటు కోర్టు కేసులకు అయ్యే ఖర్చులను తామే భరిస్తామని, ఇన్సాల్వెన్సీ పిటిషన్ (ఐ.పి.) వేయాలని సూచించినట్లు సమాచారం. ఈ విషయంలో డెవలపర్స్ మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. కొందరు వ్యతిరేకించగా, మరికొందరు ఆ 10 కోట్ల

మిగతా 2లో..

# న్యాయం చేయండి మహా ప్రభో..

**10కోట్లు వసూలు చేసి మోసం**

**60 కోట్ల భూమికి ఎసరు**

**చక్రం తిప్పుతున్న రింగ్ మాస్టర్**

**సీపీ కల్మేశ్వర్ ఎదుట బాధితుల గోడు**



నిజామాబాద్ (ప్రజా జ్యోతి ప్రతినిధి):

నగరంలోని మాధవ నగర్ బైపాస్ రోడ్డు పరిధిలో జె.జె. డెవలపర్స్, ఫైనాన్షియర్స్ కుట్రలు పన్ని 4 ఏళ్ల క్రితం 10 కోట్లు వెచ్చించి అవని వెంచర్ లో ప్లాటు కొనుగోలు చేసిన సుమారు 70 మందిని మోసగించిన ఉదంతాన్ని ప్రజా జ్యోతి వెలుగులోకి తీసుకు వచ్చిన విషయం తెలిసిందే.ఆ భూమి విలువ అమాంతంగా 60 కోట్లకు పెరగడంతోనే బడా రియల్ వ్యాపారులు ఘరానా మోసానికి పథకం వేశారు.ఇంతకాలం ఫైనాన్సియర్స్ ద్వారా ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తామని కాలయాపన చేసిన జేజే డెవలపర్స్, తాజాగా ఓ రింగ్ మాస్టర్ ఎంట్రీతో మాట మార్చారు. ఆలస్యంగా తేరుకున్న బాధితులు ఈ వైట్ కాలర్ నేరస్థుల నుంచి తమకు న్యాయం చేయాలని సిపి కల్మేశ్వర్ ను కలిసి గోడు వినిపించారు.

జె.జె. డెవలప్స్ యజమానులైన మర్రి రవిచంద్రారెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మర్రి కోపి చంద్రరెడ్డి,మంథెని కరుణాకర్ రెడ్డి పాంగ్రా పరిధిలోని సర్వే నెం. 265, 268, బర్దిపూర్ శివారులోని సర్వే నెం. 1248/2 సుమారు ఎ. 16-20 గుంటల భూమిని

మిగతా 2లో..

## స్వయంభు లింగేశ్వర మహాదేవ గుట్ట ఆలయం వద్ద అఖండ హరినామ సప్త..

కోటగిరి, మార్చి 7, ప్రజాజ్యోతి,

పోతంగల్ మండలంలోని కారేగాం గ్రామంలో స్వయంభు లింగేశ్వర మహాదేవ్ గుట్ట ఆలయం వద్ద నిర్వహించిన అఖండ హరినామ సప్తః కార్యక్రమంలో మాజీ స్పీకర్ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆయన వెంట రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు పోచారం సురేందర్ రెడ్డి. పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు. తదనంతరం కారేగాం గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్త డబుల్ బెడ్ రూమ్ ఇల్లుని ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయరంగంలో మహిళ ప్రాతినిధ్యం పెరిగినప్పుడే మహిళా సాధికారతలి CPI,NFIW



నిజామాబాద్ (ప్రజా జ్యోతి ప్రతినిధి):

మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నేడు సిపిఐ కార్యాలయంలో మహిళలు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించడం జరిగింది CPI జిల్లా కార్యదర్శి పి.సుధాకర్,National Federation OF indian Women (NFIW) జిల్లా కార్యదర్శి మంద స్వరూపరాణి లు మాట్లాడుతూ మహిళలు విద్యారంగంలో, వైద్యరంగంలో, సాఫ్ట్వేర్ రంగంలో ముందున్నారని, పోలీస్ శాఖ, రైల్వే రవాణా,

మిగతా 2లో..

# న్యాయం చేయండి మహా ప్రభో..

(మొదటిపేజీ తరువాయి..)

ప్లాట్లుగా మార్చి తమకు ప్లాట్లు అమ్మి ఒప్పంద పత్రాలు రాసి ఇచ్చారని తెలిపారు.ఆ భూమిని తమకు రిజిష్టర్ చేయకుండా కాలయాపన చేసి ఫైనాన్షియర్స్ దగ్గర సుమారు 14 కోట్ల రూపాయలు వడ్డీకి తీసుకొని వారి పేరిట పట్టేదారుల నుంచి నేరుగా రిజిస్ట్రేషన్ చేయించారని సిపి ఎదుట వాపోయారు.

ఫైనాన్షియర్స్ అయిన మాంకాళి వీరేశం, చిత్తూరి శ్రీహరి, ఇందూరి నరేష్, ఇందూర్ శ్రీనివాస్ తో పాటు వెంకటేశ్వర కన్స్ట్రక్షన్స్ యజమానులు ఎస్. రంజీత్రెడ్డి, పి. చంద్రశేఖర్, ఎం. వెంకటరమణ, వి. సురేందర్ ,ఎం. సంతోష్, జి. రంగయ్య, పి. కాశీనాథ్ లు జేజే డెవలపర్స్ యజమానులను మచ్చిక చేసుకొని తమకు ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారని లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.

ఆ తర్వాత నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కు చేరుకున్న బాధితులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో బాధితులు మాట్లాడుతూ జే జే డెవలపర్స్, ఫైనాన్షియర్స్ మిలాఖత్ అయ్యి తమను మోసం చేసారని ఆరోపించారు.గత వారం క్రితం అవని వెంచర్కు తాము వెళ్లగా,ఇందులో మీకు ఎలాంటి భూమి లేదని గుండాలతో బయటకు గెంటివేయించారని తెలిపారు.ప్రస్తుతం పెద్దగేట్ బిగించి గేటు ప్రక్కన పొడవాటి కాలువ త్రవ్వి ప్లాట్లలోకి రాకపోకలు లేకుండా మూసివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వివాదంలోకి కొత్తగా తలదూర్చిన ఓ రింగ్ మాస్టర్ ప్రమేయంతో ఫైనాన్షియర్స్ అందరికీ ముఠా మేస్త్రిగా వ్యవహరిస్తున్న ఓ బడా వ్యాపారి తమ జీవితాలను రోడ్డున పడేసే కుట్రలు చేస్తున్నారని వాపోయారు. వారి నుంచి తమకు ప్రాణ హాని ఉందని, ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

# వాళ్ళిద్దరిది "భూం" మాయ..

(మొదటిపేజీ తరువాయి..)

డబ్బులు తిరిగి చెల్లించలేమని, మొత్తం కేసులను ఫైనాన్సియర్స్ చూసుకుంటారనే ఆలోచనలు చేస్తున్నారు.తాము మార్కెట్లో బదనాం కాకుండా డెవలపర్స్ ను బదనాం చేసి గట్టెక్కే ప్రయత్నాలు చేస్తున్నారు ఈ బడా రియల్ వ్యాపారులు. అయితే ఐ.పి పెట్టే విషయం ఎలా ఉన్నా బాధితులకు ఎగనామం పెట్టే ప్రయత్నాలు మాత్రం ముమ్మరం చేశారు. ఒకవైపు బాధితులను బెదిరించి సెటిల్ చేయాలని లేదా రాజకీయంగా అధికారులపై ఒత్తిడి పెంచి దర్యాప్తును నిలిపి వేయాలని చక్రం తిప్పుతున్నారు. మరోపక్క ఇంటలిజెన్సు దర్యాప్తు అధికారులపై ఒత్తిడి చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. అయితే బాధితులు డెవలపర్సుకు డబ్బులు చెల్లించి అగ్రిమెంట్లు మాత్రమే చేసుకున్నారు. కానీ రిజిస్ట్రేషన్ చేసుకోకపోవడంతో డెవలపర్సు, ఫైనాన్సియర్స్ కలిసి మొత్తం భూమిని ఎగవేసెందుకు కుట్రలు చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు.

### బాధితుల్లో ప్రముఖులు

ఈ వెంచర్ లో సుమారు 68 మంది ప్లాట్లు కొనుగోలు చేయగా, ఇందులో అనేకమంది ప్రముఖులు ఉన్నారు. ముగ్గురు ప్రముఖ న్యాయవాదులు ఉండగా, పోలీసు అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.వీరితో పాటు బాల్కొండ ప్రాంతంలో పనిచేస్తున్న ఓ హెడ్ మాస్టర్ ఈ వెంచర్లో ప్లాటు కొనుగోలు చేయగా, ఆయన ద్వారా మరో 13 మంది ప్రభుత్వ టీచర్లు కొనుగోలు చేశారు. అంతేగాక కొందరు అమాయకులైన జనం డెవలపర్స్ ను నమ్మి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆస్తులను అమ్ముకోగా, మరికొందరు బంగారు నగలను తాకట్టు పెట్టి ప్లాట్లు కొనుగోలు చేశారు. వీరిలో ప్రభుత్వ టీచర్లు హెచ్డిఎఫ్సి తోపాటు ఇతర బ్యాంకుల్లో ఈ ప్లాట్ ల కోసం రుణాలు తీసుకొని నేటికీ వాయిదాలు చెల్లిస్తున్నారు. అయితే పట్టేదారుల నుంచి ఈ భూమిని కొనుగోలు చేసిన డెవలపర్స్ వారి వద్ద నుంచి అగ్రిమెంట్ చేసుకొన్నారు. ఆ తర్వాత ఫ్లాట్లుగా మార్చి మార్కెట్లో అమ్మకానికి పెట్టారు. ఇలా 68 మంది ప్లాట్లు కొనుగోలు చేయగా, వారి వద్ద నుంచి పది కోట్ల రూపాయలు సేకరించి వారికి డెవలపర్స్ అగ్రిమెంట్లు చేసి ఇచ్చారు.




### క్రాస్ రిజిస్ట్రేషన్...

డెవలపర్స్ మధ్యవర్తిత్వంతో నేరుగా పట్టేదారుల నుంచి ఫైనాన్స్ ఇచ్చిన బడా వ్యాపారుల పేరిట రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారు. చట్టంలోని లొసుగులను తమకు అనుకూలంగా మార్చుకున్న ఫైనాన్షియర్లు, తమకు డెవలపర్స్ తో ఎలాంటి సంబంధం లేదని, నేరుగా పట్టేదారుల నుంచి భూమిని కొనుగోలు చేశామనే ప్రచారాన్ని భుజానికి ఎత్తుకున్నారు.కానీ డెవలపర్స్ నుంచి 68 మంది ప్లాట్లు కొనుగోలు చేసిన విషయం ముందే తెలిసినప్పటికీ, న్యాయస్థానంలో అగ్రిమెంట్లు చెల్లవనే నమ్మకంతో ఫైనాన్సియర్స్ కోర్టును ఆశ్రయించేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఏది ఏమైనా డెవలపర్స్ ను నమ్మి ప్లాట్లు కొనుగోలు చేసిన అమాయకులను నమ్మించి నయవంచనకు గురి చేసేందుకు ఇరువర్గాలు యోచిస్తున్నట్లు తెలిసింది. ఈ విషయమై ఫైనాన్షియర్ రంజిత్ రెడ్డిని "ప్రజాజ్యోతి" వివరణ కోరగా బాధితుల వ్యవహారం తమకు తెలియదని, భూమి యాజమానుల నుంచి కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నానని తెలిపారు. నిబంధనల మేరకే అనుమతులు తీసుకున్నానని అన్నారు. కొందరు పని కట్టుకొని మాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు.

# రాజకీయరంగంలో మహిళ ప్రాతినిధ్యం పెరిగినప్పుడే మహిళా సాధికారతలి CPI,NFIW

(మొదటిపేజీ తరువాయి..)

రక్షణ రంగం, విమాన యాన రంగం, అంతరిక్ష రంగం, షిప్పింగ్ వంటి రంగాలలో మహిళలు తమ ప్రతిభను చాటుకుంటున్నారని అన్నారు దేశంలో బిజెపి అధికారంలో వచ్చిన తర్వాత మహిళలపై హింస, అణచివేత, అత్యాచారాలు పెరుగుతున్నాయని, సామ్రాజ్యవాద విషసంస్కృతిని ప్రోత్సహిస్తూ దేశంలో సాంప్రదాయాలను మట్టిలో కలుపుతున్నారని అన్నారు వివక్ష లేని సమాజం కోసం జాతీయ మహిళా సమాఖ్య పోరాటం చేస్తున్నదని ఈ సందర్భంగా గుర్తు చేశారు . భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల దాటుతున్న కూడా రాజకీయ రంగంలో మహిళ ప్రాతినిధ్యం నామ మాత్రమేనని ఉన్నదని ఇప్పటికైనా రాజకీయపక్షాలన్నీ పార్లమెంట్ ఎన్నికల్లో 33% మహిళలకు రిజర్వేషన్లు కల్పించినప్పుడే మహిళ సాధికారత సాధించగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యు నాయకులు పవిత్ర, పి కవిత, ఎం స్వరూప, యు భారతి, భాగ్య, అనిత, రమా తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి ముస్తాబైన శివాలయాలు

**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 07 :**



మహాశివుడికి ఎంతో ఇష్టమైన మహాశివరాత్రి నేడు ఉండడంతో మండలంలోని శివాలయాలను సుందరంగా, విద్యుత్ దీపాలతో అంగరంగ వైభవంగా ముస్తాబు చేపట్టారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలను చేపడుతూ, జాగరణ చేసేందుకు ఆలయాల వద్ద ఏర్పాట్లను చేపట్టారు. పరమేశ్వరుడికి మాఘమాసంలో వచ్చే శివరాత్రి రోజున లింగోద్భవ జరగడంతో శివరాత్రిని ఘనంగా నిర్వహిస్తారు. ఉపవాస దీక్షను పురస్కరించుకొని తర్వాత మరుసటి రోజు ఆలయాల వద్ద అన్న ప్రసాదన్న కార్యక్రమాలను ఏర్పాటు చేస్తారు.

# ప్రజా పాలన దరఖాస్తుల కంప్యూటరీ కరణలో ఇష్టానుసారం






అంగట్లో అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని.

**కోటగిరి, మార్చి 7, ప్రజా జ్యోతి,**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మొట్టమొదటిసారిగా ఆరు పథకాల అభయ హస్తం ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగింది. తిరిగి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సౌకర్యార్థం ఆరు గ్యారెంటీ లలో నాలుగు పూర్తి చేయడం జరిగింది. కానీ గృహ జ్యోతిలో సగం మందికి కూడా లబ్ధి చేకూర్చకపోవడం ఎంతవరకు సమంజసం. గత రెండు రోజుల నుండి ఎలక్ట్రిసిటీ బిల్లులు ఇస్తూ ఉంటే,మీరు నాట్ ఎలిజిబుల్ అయ్యారు ఎంపీడీవో ఆఫీస్ కి వెళ్లి మార్చుకోండి అని ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వాళ్ళు చెప్పడంతో పరుగో పరుగున ఎంపిడిఓ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ కలిసి మొరపెట్టుకున్న నెట్వర్క్ రావడం లేదని అధికారులు చెప్పడం, సమంజసం కాదని. అసలు పొరపాటు ఎక్కడ జరిగిందని కూలంకుశంగా చర్చిస్తే ఒక్కో ఫామ్ కొట్టడానికి ఐదు రూపాయలు తీసుకొని స్థానిక ఎంపీడీవో ఆఫీసులో కంప్యూటర్ చేసిన వారు వాళ్ళ ఇష్టానుసారంగా తప్పులు కొట్టడంతోనే ఇలాంటి తప్పులు జరిగి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి , రోజువారి డాటా లో భాగంగా అప్లైడ్ ,నాట్ అప్లోడ్ అనదర్ ఆప్షన్లు నిన్న జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో మాకు తెలియజేయడం జరిగిందని ఎప్పటికప్పుడు డాటాను పైకి పంపించడం జరుగుతుందని ఒకవేళ అవకాశం వస్తే ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తామని ఆయన పేర్కొన్నారు.ప్రజా పాలన దరఖాస్తుల కంప్యూటరీకరణలో ఇంత నిర్లక్ష్య వైఖరికి కారణం ఏమిటంటే ఒక అప్లికేషన్ ఫిల్ అప్ చేస్తే ఐదు రూపాయలు వస్తాయని ఆశతో, ప్రైవేట్ వ్యక్తులు వచ్చి రాని కంప్యూటర్ ఆపరేటర్లు ఇష్టానుసారంగా చేయడం వల్లనే ఇలాంటి తప్పులు కచ్చితంగా జరిగాయని కొందరు అధికారులపై మండపడుతున్నారు, ప్రభుత్వం మారిన అధికారులు తీరు కూడా మారాలని లేనిచో ప్రజా పాలన దరఖాస్తులలో ఈ యొక్క తప్పులపై , పై అధికారుల దృష్టికి కచ్చితంగా తీసుకెళ్తామని సగానికి పైగా జనానికి లబ్ధి పొందక తిరిగి వచ్చే ప్రజా పాలన వరకు వేచి చూడాల్సిందేనా? దీనిపై అధికారులు స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజా పాలన దరఖాస్తులలో ఉన్న తప్పులను సవరించే విధంగా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, ఈ విధంగా చేస్తే అధికారులపై నమ్మకం కోల్పోతారని ఇప్పటికైనా మండల అధికారులు వారి పనితీరుపై మండల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# ఓటు హక్కు వినియోగం పై విద్యార్థులకు పోటీలు



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 07 :**

ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించేందుకు మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు పోటీలను నిర్వహించినట్లు ఇంచార్జ్ ప్రిన్సిపాల్ చెన్నప్ప తెలిపారు. గురువారం ఆదర్శ పాఠశాలల్లోని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను మరియు క్విజ్ పోటీలను రాష్ట్ర ఎన్నికల సంఘం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఓటు హక్కు వినియోగంపై దాని యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, ఎన్నికల సమయంలో నాయకులను ఎన్నుకుని ఓటు హక్కు వజ్రాయుధంగా ఉపయోగపడుతుందని, దేశ భవిష్యత్తును మార్చే ఘనత ఓటు హక్కు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, సంతోష్, దామ్లా, జైనుల్, సురేష్, సుష్మ, జ్యోతి, సంతోష్, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రవీణ్, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏలాంటి ఫీజులు వసూలు చేయకుండా ప్రజల ఎల్ఆర్ఎస్ ధరఖాస్తులను ఆమెదించాలి.



నిజామాబాద్ అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 07: ఎల్ఆర్ఎస్ ఉచితంగా ప్రజలకు అందించాలని మాజీ శాసనసభ్యులు గణేష్ బిగాల ఆదేశానుసారం గురువారం జిల్లా కేంద్రంలోని నూతన సమీకృత కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ లో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కు బీ ఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఏ ప్రభుత్వమైనా ప్రజలకు ఇచ్చిన హామిని అమలు చేసే దిశగా పనిచేయాల్సిన ప్రాథమిక బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఉంది. ప్రభుత్వాన్ని నడిపే నాయకుల పైన ప్రభుత్వంలో శాశ్వత భాగస్వాములైన ప్రభుత్వాధికారులపైనే ఉంటుంది. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం లోని గౌ.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహ మంత్రులంతా గతంలో ఎన్నికల ముందు అనేకసార్లు ఎల్ఆర్ఎస్ కార్యక్రమాన్ని ఉచితంగా ఎలాంటి ఫీజులు లేకుండా చేపడతామని హామి ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రజల వద్ద నుండి ఫీజులు తీసుకోకుండా వారు ధరఖాస్తు చేసుకున్న ప్లాట్లను ఉచితంగా క్రమబద్ధీకరిస్తామని హామీలు ఇచ్చారు.అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రులుగా బాధ్యత లు నిర్వహిస్తున్న వారితో పాటు స్వయంగా ముఖ్యమంత్రి ఇచ్చిన మాట మేరకు ప్రజల భూములను ఉచితంగా క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ ఎల్ ఆర్ ఎస్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే ధరఖాస్తు పెట్టుకున్న 25 లక్షల ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, వారిపై పడే సుమారు రూ.20 వేల కోట్ల రూపాయల భారాన్ని తప్పించేలా నిర్ణయం తీసుకోవాలి. ఎల్ ఆర్ ఎస్ ధరఖాస్తుదారులకు ఫోన్లు చేయడం వంటి పద్ధతుల ద్వారా ఫీజులు కట్టమని ప్రభుత్వాధికారులు ఒత్తిడి చేయకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నాము. తెలంగాణ రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టి ఆరు గ్యారెంటీలు అందజేస్తామని చెప్పి మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి. రైతులు నీళ్ల లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కావున రైతాంగ సమస్యను వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేయాలి. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నగర అధ్యక్షులు సిర్పు రాజు, సత్య ప్రకాష్,ప్యాట సంతోష్,సదానంద్, చింతకాయల రాజు, కరిపే రాజు,అగ్గు సంతోష్ ,మెతుకు శివకుమార్, తెలంగాణ శంకర్,మధు ,నరేష్ ,అబ్దుల్ భారీ, తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబు అయిన ఆలయాలు...

రుద్రూర్, మార్చ్ 7 (ప్రజా జ్యోతి ) : శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రుద్రూర్ మండల కేంద్రంలోని ఆలయాల ముస్తాబు అయ్యాయి. గ్రామం లోని శ్రీ



రాజరాజేశ్వర ఆలయం, శ్రీ భక్త మార్కండేయ ఆలయం తదితర శివాలయాలను రంగురంగుల విద్యు దీపాలతో తీర్చిదిద్దారు. శుక్రవారం శివాలయాల్లో మహా శివరాత్రి వేడుకలు కొనసాగనున్నాయి. మహా శివరాత్రి సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

# జల్లపల్లి ఫారం గ్రామంలో ప్రధాన కూడలిల వద్ద సిమెంట్ బెంచ్ ల పంపిణీ

కోటగిరి, పొతంగల్ మార్చ్ 7, ప్రజా జ్యోతి, పోతంగల్ మండలం జల్లపల్లి ఫారం గ్రామంలో వివిధ ప్రధాన కూడా లీల వద్ద పోతంగల్ నుండి బీర్కూర్ వెళ్లే ప్రధాన రహదారిపై పక్కన సిమెంట్ బెంచ్ లను మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ ఎంఏ హకీమ్ గురువారం ఏర్పాటు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పుట్టి పెరిగాను కావున గ్రామానికి ఏదో సేవ చేసి ప్రజలకు ఆదుకుంటానన్నారు గ్రామంలో ఎవరైనా అవినీతికి పాలు పడితే ఊరుకునేది లేదని ఆయన గ్రామస్తుల ముందు తెలియజేశారు గ్రామంలో అవసరమైన సేవాసాయకారాలు అందజేస్తానని ఆయన వివరించారు ప్రధాన రహదారిపై బస్సు స్టాపు ఆగే దగ్గర ప్రయాణికులు కూర్చుంటున్న కోసం రెండు సిమెంట్ బ్రిడ్జిలను ఏర్పాటు చేశారు అక్కడ ప్రయాణంకులకు గ్రామ ప్రజలు బస్సు కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తుల ఆసరా కోసం ఎండకు వానకు నిలబడక లేకపోవడంతో షెడ్యూల్ కూడా నిర్మిస్తామన్నారు నేను పుట్టిన



గ్రామానికి మరవకుండా తనకు తోచిన సహాయాన్ని చేస్తానన్నారు గ్రామంలో ప్రధాని కూడా లీల వద్ద 10 సిమెంట్ బెంచ్ లను ఏర్పాటు చేశామన్నారు ఈ సందర్భంగా గ్రామస్తులు అదరూ యం ఏ హకీమ్ కు గ్రామ పెద్దలు గ్రామస్తులు అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నందుకు గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు . గ్రామ పెద్దలందరూ కలసి ఎం ఏ హకీమ్ కు పూలదండ వేసి శాలువాతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాములు, సజ్జాద్, మైను పటేల్, దేవ్ సింగ్, వాజిద్, బాబా, ధను, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగం పై మహిళలకు ముగ్గులా పోటీలు

బోధన్ ,,, ప్రజా జ్యోతి మార్చ్ 07 : ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించేందుకు బోధన్ మున్సిపాలిటి మహిళలకు ముగ్గుల మెహెద్ది పోటీలను నిర్వహించారు ఓటు హక్కు వినియోగంపై దాని యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, ఎన్నికల సమయంలో నాయకులను ఎన్నుకుని ఓటు హక్కు వజ్రాయుధంగా ఉపయోగపడుతుందని, దేశ భవిష్యత్తును మార్చే ఘనత ఓటు హక్కు



ఉందని మున్సిపాల్ కమిషనర్ అన్నరు . ఈ కార్యక్రమంలొ మున్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరి లైన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు.



కోటగిరి, మార్చి 7, ప్రజాజ్యోతి. కోటగిరి మండల కేంద్రంలో లైన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తాసిల్దార్ సునీత, మండల వ్యవసాయ శాఖ విస్తీర్ణ అధికారి ఆస్మా బేగం, రెవెన్యూ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ సంధ్య లను ఘనంగా సత్కరించారు శాలువాలతో సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో అగ్రస్థానంలో ఉన్నారని అన్నారు మహిళలు అంతరిక్ష మొదలుకొని అన్ని రంగాలలో తమ విశిష్టతను చాటుకుంటున్నారని లైన్స్ సభ్యులు ప్రశంసించారు మహిళలకు సమాజంలో సముచిత స్థానం సముచిత గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ కోటగిరి అధ్యక్షులు హనుమంతరావు పటేల్ కార్యదర్శి కప్ప సంతోష్ సభ్యులు తెల్ల రవికుమార్, పంది ముక్కుల సూరి, యోగేష్, లక్ష్మీ రాజ్, వినోద్ పటేల్, బర్ల అర్పిత్, ఎడ్లడిగంగారం, తదితరులు పాల్గొన్నారు

# వెంటనే ఎస్ బి ఐ బిజెపి యొక్క అక్రమ విరాళాల వివరాలు చెప్పాలి

## ఎస్ బి ఐ ను డిమాండ్ చేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 07: దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అన్ని పార్టీల యొక్క ఎలక్ట్రికల్ బాండ్ పథకం యొక్క వివరాలను వెల్లడించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెప్పినప్పటికీ బీజేపీ యొక్క అక్రమ లావాదేవీలను బయట పెట్టనందుకు నిరసనగా ఈ రోజు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో NTR చౌరస్తా వద్ద గల SBI బ్రాంచ్ ముందు నిరసన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత,నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ 2017 నుండి రాజకీయ పార్టీలు తీసుకున్న ఎలక్ట్రికల్ బాండ్ (విరాళాలు) యొక్క వివరాలను బహిర్గతం చేయాలని ఎలక్షన్ కమిషన్ కు 6 మార్చి 2024వ తేదీ వరకు అప్పగించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సుప్రీంకోర్టు తెలియజేసినప్పటికీ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిజెపి యొక్క విరాళాల వివరాలను ఇంకా అందించలేదని ఆయన అన్నారు. బ్యాంకింగ్ రంగంలో అధునాతన సాంకేతికత ద్వారా కంప్యూటరైజ్ సిస్టమ్స్ ద్వారా క్షణాల్లోనే లావాదేవీలు బయటికి వచ్చే టెక్నాలజీ ఉన్న కూడా కేవలం బిజెపితో తమకు ఉన్న చీకటి ఒప్పందం కారణంగానే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిజెపి యొక్క విరాళాల వివరాలను బహిర్గతం చేయలేక పోతుందని దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆయన అన్నారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ వ్యాపారాలకు



తొత్తుగా మారి వారి నుండి కోట్ల రూపాయల నల్లధనం విరాళాల పేరుతో తమ ఖాతాలో జమ చేసుకుందని మానాల మోహన్ రెడ్డి విమర్శించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎక్కడ విరాళాల వివరాలను బయట పెడితే బిజెపి యొక్క అసలు బండారం బయటపడుతుందని భయంతో మోడీ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పై ఒత్తిడి తెచ్చి వారి వివరాలు బయటకు రాకుండా చూస్తున్నాడని దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆయన తెలియజేశారు. వెంటనే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2017 నుండి బిజెపి యొక్క ఎలక్ట్రికల్ బాండ్ (అక్రమ విరాళాల) యొక్క వివరాలను బహిర్గతం చేయాలని మానాల మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత మాట్లాడుతూ బిజెపి పార్టీ ఎలక్ట్రికల్ బాండ్ పేరుతో కార్పొరేట్ కంపెనీల నుండి అక్రమ సంపాదనను విరాళంగా తీసుకుందని, ఎస్బిఐ బిజెపి కలిసి చీకటి ఒప్పందం నడుపుతున్నాయని ఆమె అన్నారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు మాట్లాడుతూ బిజెపి మరియు ఎస్బిఐ యొక్క చీకటి ఒప్పందాన్ని బహిర్గతం చేయడానికి జాతీయ కాంగ్రెస్ ఆదేశాల మేరకు జిల్లా మరియు నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో SBI బ్రాంచ్ ముందు ధర్నా చేయడం జరిగిందని, ఈ ధర్నా కేవలం బిజెపి యొక్క అక్రమ ఆర్థిక లావాదేవీలు బహిర్గతం చేయడానికి అని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు బిజెపి చీకటి ఒప్పందం కుదుర్చుకొని బిజెపి తమ సంపదను అక్రమంగా పెంచుకుందని దానికి సంబంధించిన వివరాలను వెంటనే బహిర్గతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్,పిసిసి మాజీ కార్యదర్శి రాంభూపాల్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీ యాదవ్,జిల్లా NSUI అధ్యక్షులు వేణు రాజ్,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,జిల్లా %ఎ% సెల్ అధ్యక్షులు లింగం,జిల్లా obc అధ్యక్షులు నరేందర్ గౌడ్,జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి,డిచ్పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్,వేల్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నర్సారెడ్డి,మక్లూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవి,చందూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్,విజయ్ పాల్,వినయ్,పంచరెడ్డి చరన్,మోస్రా నర్సారెడ్డి,నందిపేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహిపాల్,రుద్రూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్,స్వామి గౌడ్,కైసర్,వినోద్,వరుణ్, నరేందర్ గౌడ్,రాజ గగన్,మహేందర్,మధు సుదన్, సంజయ్, నవీన్ మరియు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మజి mla జన్మదిన వేడుకలు



**బోధన్ ,,,మర్చ్ 7(ప్రజా జ్యోతి )**
బోధన్ నియోజకవర్గ మాజీ MLA గౌరవనీయులు మొహమ్మద్ షకీల్ ఆమెర్ జన్మదినం పురస్కరించుకొని బోధన్ మండలం బండారుపల్లి గ్రామం లో కేక్ కట్ చేసివిద్యర్దులకు పిల్లాలకు పంచి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.దఇట్టి జన్మదిన వేడుకలలో BRS బోధన్ మండల అధ్యక్షులు ధర్మన్న గారి సంజీవ్ కుమార్, వైస్ ఎంపీపీ కోట గంగారెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు సాలురా షకీల్, మండల BRS ప్రధాన కార్యదర్శి సిర్ప సుదర్శన్,ఉమ్మడి మండలాల BRS యూత్ అధ్యక్షులు నీలంగి గణేష్ పటేల్, ఎంపీటీసీ లు పెగడపల్లి భూం రెడ్డి, కొప్పర్గ గంగాధర్,మాజీ సర్పంచ్ లు, వార్డ్ మెంబెర్స్,సొసైటీ డైరెక్టర్ లు, BRS నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.అదెవిదంగా బోధన్ పట్టణ కమిటి అధ్యర్వములో జిల్లా అసుపత్రిలో రొగులకు పండ్ల పంపిని చెసారు ఈ కర్యక్రమంలొ పట్టణ అద్యెక్షుడు రావిందార్ యదవ్ కౌన్సిలేర్లు గాంగరామ్ పట్టణ నాయకులు పాల్గొన్నరు.

# కోటగిరి మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ







**కోటగిరి, మార్చి 7, ప్రజా జ్యోతి,**
కోటగిరి ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ కిడ్స్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులకు సిబ్బంది మండల స్థాయిలో వివిధ శాఖల్లో పని చేస్తున్న వివిధ హోదాల్లో మహిళల అధికారులను గుర్తించి జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు సాధకాలతోనే ఎంత ఉన్నత స్థాయికి ఎదగగలుగుతారని ఆమె అన్నారు మహిళలు ఈ కంప్యూటర్ యుగంలో అత్యధిక ప్రతిభ కనబరుస్తున్నారని ఆమె వివరించారు అన్ని రంగాలలో మహిళలు అభివృద్ధి చెందుతున్నారని అని అన్నారు ఈ కార్యక్రమంలో కోటగిరి ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ అధ్యక్షులు తాటి వీరేశం, ఉపాధ్యక్షులు పోల విట్టల్ సెట్, ప్రభాకర్ టీచర్, బర్ల సత్యనారాయణ, టెలిఫోన్ గంగారం, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, మా శెట్టి మహేష్, పోలా అశ్విన్ సెట్,మా శెట్టి రంగయ్య, ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ కిడ్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విజయసాయి ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు




**బోధన్ ,,మర్చ్ 7(ప్రజా జ్యోతి )**
బోధన్ పట్టణంలోని విజయసాయి ప్రాథమిక పాఠశాలలో ఈరోజు వార్షికోత్సవ వేడుకలు విద్యార్థుల కేరింతల మరియు అత్యంత ఆనందభరితంగా జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మండల విద్యాశాఖ అధికారి శ్రీ నాగనాథ్ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు పునాది వేయాలని ఆ బాధ్యతను తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై పెట్టారని ఉపాధ్యాయులు జాగరుకతో వ్యవహరించి విద్యార్థులను నేటి బాలలే రేపటి పౌరులు అనేటట్లుగా తీర్చిదిద్దాలని భారత దేశ ఔన్నత్యాన్ని మరింత కీర్తి ప్రతిష్టలు వచ్చేటట్లుగా విద్యార్థులను తయారు చేయాలని ఆయన కోరారు కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాగిరాజు కల్పన వార్షిక నివేదికను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ విజయసాయి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ కృష్ణమోహన్ విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మరియు విద్యార్థినులు 'రామయ్య వస్తావయ్య' అనే పాటకు సేనా చంద్రనాయక్ గ్రూప్, వారు కాలేజీ పాపా సాంగ్ అది ఈశ్వర్ గ్రూప్ గ్యాంగ్ లీడర్ సాంగ్ ఆకృతి గ్రూప్ గాజులు తెచ్చిన సాంగ్ సాహితీ గ్రూప్ బంగార బంగార పాట విద్యార్థులను ఉత్సాహపరిచినాయి ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల అకడమిక్ ఇంచార్జ్ ప్రసూన మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రాజశేఖర్ చక్రవర్తి సువర్చల తదితరులు విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు

# బ్యాంక్ అధికారులను అడ్డుకున్న రైతులు

### నకిలీ పట్టాలతో బ్యాంకును మోసం చేసిన రైతు

### రెవెన్యూ అధికారులపై చర్యలు చేపట్టాలన్న రైతులు



రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 07 : రైతుల పంట పొలాలను బ్యాంక్ అధికారులు సర్వే చేపడతామని రావడంతో బ్యాంక్ అధికారులను రైతులు అడ్డుకున్నారు. రెంజల్ మండలంలోని దండిగుట్ట గ్రామానికి చెందిన రైతులు రెంజల్ శివారులో గల భూములలో బ్యాంక్ అధికారులు సర్వే చేపడుతున్నామని నోటీసులు రైతులకు పంపారు. రైతుల పట్టా భూములలో బ్యాంక్ అధికారులు ఎందుకు సర్వే చేపడుతున్నారని బ్యాంక్ అధికారులను నిలదీశారు. బ్యాంక్ మేనేజర్ సంతోష్ నిలదీయగా ఆయన మాట్లాడుతూ శివార్లలోని రెంజల్ రైతు ఒకరు బ్యాంకులో రుణాలు తీసుకున్నారని వాటిని చెల్లించమని నోటీసులు పంపిన, ఎటువంటి సమాధానం ఇవ్వకపోవడంతో కోర్టును బ్యాంకు సంప్రదించగా ఆ భూమిని బ్యాంక్ అధికారులు స్వాధీనం చేసుకోవాలని కోర్టు ఆదేశాలు జారీ చేసిందని మేనేజర్ తెలిపారు. నకిలీ పట్టాలతో 2012- 2013 సంవత్సరంలో ఓ రైతు పట్టాలలో అక్రమంగా అధికారులను తప్పుదోవ పట్టించి పట్టాలను పొంది బ్యాంకులో రుణాలను పొందినట్లు అధికారులు రైతులకు తెలిపారు. సుమారు 23 మంది రైతుల చెందిన భూములు 50 నుంచి 60 సంవత్సరాల నుండి పట్టా ఉన్న, రైతులు కబ్జాలో ఉండి పంటలు సాగు చేస్తున్న వారికి తెలియకుండానే తమ పట్టాలలోని సర్వే నెంబర్లలో తప్పుడు నంబర్లను సృష్టించి, బ్యాంకులో రుణాలను తీసుకున్న వ్యక్తిని తీసుకురావాలని రైతులు అధికారులతో వాగివాదానికి దిగారు. తప్పుడు పట్టాలు సూచించిన రైతుకు ఎక్కడ కూడా గుంట భూమి కూడా లేదని అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. తప్పుడు పట్టాలను రైతు పేరిట సృష్టించినటువంటి రెవెన్యూ అధికారులను కూడా చట్టపరమైన బాధ్యులను చేసి రైతులకు న్యాయం చేయాలంటూ రైతులు కోరారు.

# సమాజంలో మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 07 :**
నేటి సమాజంలో మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగినప్పుడే, మహిళ యొక్క ప్రాముఖ్యత గుర్తించబడుతుందని జెడ్పిటిసి మేక విజయ అన్నారు. రెంజల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ నీ పురస్కరించుకొని మహిళ సాధాకరిత కార్యక్రమాన్ని సూపర్వైజర్ ప్రమీల రాణి సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సమాజంలో మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగినప్పుడే మన యొక్క గుర్తింపు లభిస్తుందన్నారు. మహిళలు రాజకీయ ఉద్యోగ రంగలతో పాటు ఇతర రంగాలలో కూడా రాణించాలన్నారు. నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న అరాచకాలను అరికట్టేందుకు మహిళలు ఓ శక్తి ఎదగాలన్నారు. మహిళల సంరక్షణ కొరకు కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు హెల్ప్ లైన్ లను మరియు చట్టాలను ప్రవేశపెట్టడం జరిగిందని వాటి యొక్క ప్రాముఖ్యతను కూడా మహిళలు అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం గర్భవతులకు శ్రీమంత వేడుకను నిర్వహించారు. చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గౌసుద్దీన్, సూపర్డెంట్ శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రవీందర్, అంగన్వాడి కార్యకర్తలు, గర్భిణీలు, చిన్నారులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# కోటగిరి మహిళా సమైక్య కార్యాలయంలో డ్వాక్రా మహిళలకు ఓటు హక్కు అవగాహన.



**కోటగిరి, మార్చి 7, ప్రజా జ్యోతి,**
కోటగిరి పోతంగల్ ఉమ్మడి మండల సమైక్య కార్యాలయంలో కొత్త ఓటరు నమోదు కార్యక్రమం గురించి ఓటు యొక్క ప్రాధాన్యత గురించి మహిళ సంఘం సభ్యులకు గురువారం అవగాహన కల్పించారు వి వో ఏ లకు శిక్షణ అలాగె దీనికి సంభందించిన ముగ్గుల పోటి మెహందీ పోటీలు నిర్వహించడం జరిగింది, ఈ పోటీల్లో గెలుపొందిన మొదటి బహుమతి అశ్విని వివో ఏ పోతగాల్ రెండవ బహుమతి శ్రావణి వివో ఏ కోటగిరి గారికి అధ్యక్షురాలు చేతుల మీద ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల తహశీల్దార్ సునీత మేడం గారు మండల సమాఖ్య అధ్యక్షురాలు రజినీ (ఏతొండ ) ఏబీఎన్ బస్వంత్ రావు, ఆఫీస్ సిబ్బంది సిసి సాయిబాబా, సిసి రమ, సిసి గంగారాం, సిసి సుజాత, రమేష్, రాజు, శ్రీదేవి, ఉమ్మడి మండలాల డాక్రా సంఘ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే షకీల్ జన్మదిన వేడుకలు

*ఫోటో: కేకులు కట్ చేస్తున్న తాజా మాజీ సర్పంచ్*

**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 07 :**
బోధన్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్ 46వ జన్మదిన వేడుకలను తాజా మాజీ సర్పంచ్ ఏకర్ పాషా ఘనంగా నిర్వహించారు. గురువారం రెంజల్ మండలంలోని సాతాపూర్ గ్రామంలో గల భవిత దివ్యాంగుల పాఠశాలలోని విద్యార్థుల సమక్షంలో మాజీ ఎమ్మెల్యే షకిల్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సమక్షంలో కేకులు కట్ చేసి విద్యార్థులకు పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన మహనీయుడని, ఎమ్మెల్యే గా ఉండి నిరుపేదలకు అన్ని విధాలుగా అండగా ఉన్న మహా గొప్ప వ్యక్తి మాజీ ఎమ్మెల్యే షకీల్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ హైమద్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పిట్ల భూమేష్, సొసైటీ డైరెక్టర్ బుడ్డోల సాయిలు, బిఆర్ఎస్ నాయకులు కురుమే సాయిలు, హైమద్, జాడి సాయిలు, రఫీ ఖాన్, సురేష్, నరేష్, గిరి, ఇమ్రాన్, రాజు, నర్సింలు, హనుమంతు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

